


అన్ని రంగాల్లోనూ సర్కారు విఫలం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

వైయస్ జగన్ సర్కార్ అన్ని రంగాలలో విఫలమైందని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ విమర్శించారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్ల నిర్మాణాలు, పరిశ్రమల ఏర్పాటు వంటివి చంద్రబాబు హయాంలో వినిపించిన మాటలన్నారు. నేడు వాటి ఊసే లేకుండా లాండ్, సాండ్, ఇళ్ల స్థలాల పేరుతో దోపిడీ చేయడం జగన్ సర్కార్ పాలనగా పెట్టుకుందని ఆరోపించారు. జగన్ సర్కార్ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే పరిస్థితి లేదన్నారు. రాజధానికి దిక్కు లేదన్నారు. ఒక్క ఛాన్స్ ఇచ్చిన రాష్ట్రానికి ఏదో చేసేస్తానని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలను నాశనం చేశారన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. సోమవారం తెలుగు, సంస్కృతం పరీక్షలను నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 126 పరీక్ష కేంద్రాల్లో 23,229 విద్యార్థులకు 22,951 మంది విద్యార్థులు హాజరయ్యారు. 278 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 9 గంటలకు పరీక్షలను ప్రారంభించారు. దీంతో 8 గంటల నుండే జిల్లాలోని పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేరుకున్నారు. హాల్ టికెట్లను పరిశీలించిన అనంతరం పరీక్షా కేంద్రంలోనికి అనుమతించారు. వేసవి దృష్ట్యా తాగునీరు అందుబాటులో ఉంచారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. పరీక్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీసుకూ అవకాశం లేకుండా పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను అనుమతించలేదు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది కూడా మెడికల్ క్యాంపుల్లో ఒఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచారు. జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా పరీక్షలు జరిగాయి. తొలి రోజు ఎటువంటి పిర్యాదులు నమోదు కాలేదు.



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ మాధవీలత, డిఇఒ అబ్రహం

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ కె.మాధవీలత రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల విధానాన్ని తొలిరోజు ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా పరిశీలకులు 7 పరీక్ష కేంద్రాలను, డిఇఒ 6 పరీక్ష కేంద్రాలను, ఇతర అధికారులు 26 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లోనూ ప్రశాంతంగా జరిగాయని డిఇఒ ఎస్.అబ్రహం తెలిపారు.

యుటిఎఫ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్‌గా చిలుకూరి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కడియం

యుటిఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా జిల్లా నుంచి కడియం గ్రామానికి చెందిన చిలుకూరి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలో యుటిఎఫ్ ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు రాష్ట్ర కౌన్సిలర్‌గా ఉన్న శ్రీనివాసరావు నూతన కమిటీలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంపికయ్యారు. శ్రీనివాసరావును జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయకర్, షరీఫ్, రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి, కోశాధికారి ఐవిఎస్‌ఆర్.ప్రసాద్, ఆనందకుమార్, ఆకుల వీర్రాజు అభినందించారు.

సీతానగరంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి..

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరంలో మాజీ ఎంఎల్ఎ పెందుర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. పెరిగిన నిత్యావసర ధరలకు వ్యతిరేకంగా ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ నినాదాలతో సీతానగరంలో పాదయాత్రగా వీధి వీధికి తిరిగారు. సీతానగరం బస్టాండ్ సెంటర్లో తీన్మార్ డప్పులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు వలవల రాజా, గద్దె సురేష్, చిట్టూరి రంగారావు, టిడిపి మైనార్టీ సెల్ నాయకులు షేక్ మీరా షరీఫ్ రాజు, పుల్లా శ్రీను, రాజానగరం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నాలో పెరవలి మహిళా నేతలు

ప్రజాశక్తి-పెరవలి

రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన భారీ ధర్నాలో మండలానికి చెందిన పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి, ఆకుల భాగ్యలక్ష్మి, కుర్మిదా, కిమిడి దేవి తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం పన్నుల వసూలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలో 15 గ్రామాలకు 11 గ్రామాల నుంచి 2022-23 సంవత్సరానికి నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేసినట్టు ఇఒపిఆర్‌డి ముత్యం వీరాస్వామి నాయుడు తెలిపారు. 22-23 సంవత్సరానికి గాను మొత్తం ఇంటి పన్ను డిమాండ్ రూ.2 కోట్ల 9 లక్షల 56 వేలు కాగా, 100 శాతం వసూలు చేసిన చిలకపాడు, దమ్మెన్ను, కర్రావారి సావరం, కల్హార, పాలంగి, పసలపూడి, సత్యవాడ, వేలివెన్ను, చివటం, సూర్యారావుపాలెం, వడ్లూరు పంచాయతీ కార్యదర్శులను ఆయన అభినందించారు.



ఢిల్లీ వెళుతున్న కార్మికులను అభినందిస్తున్న వివిధ సంఘాల నాయకులు

ఢిల్లీకి కార్మికులు, కర్షకుల పయనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

దేశ రాజధాని ఢిల్లీలో మజ్దూర్ కిసాన్ ర్యాలీ, మిలియన్ మార్చ్‌లో పాల్గొనేందుకు తూర్పు గోదావరి జిల్లా నుస్త్రఎతీ కార్మికులు, ఉద్యోగులు, రైతులు సోమవారం బయల్దేరి వెళ్లారు. అంగన్‌వాడీ, మధ్యాహ్నం భోజనం వంటి కేంద్ర స్కీముల్లో పని చేస్తున్న ఉద్యోగులు, పలు పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, పర్మినెంట్ ఉద్యోగులు, పలు ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఢిల్లీకి బయలుదేరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతు, దేశ ప్రజలకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ఈ ఆందోళన చేపట్టారు. వీరందరినీ సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్.మూర్తి, బి.రాజులోవ, బి.పూర్ణిమరాజు, బి.పవన్, కె.అన్నామణి, ఎం.వెంకటలక్ష్మి పూలమాలలు వేసి అభినందించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని కార్మికులు, ఉద్యోగులు, రైతులు, ప్రజల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. మోడీ కార్పొరేట్ విధానాలు విరమించుకునే వరకు, దేశ సంపదను కార్పొరేట్ ప్రైవేట్ పరం చేసే విధానం ఆపే వరకు, కార్మికుల కనీస వేతనం అమలు చేసే వరకు,రైతుల పంటకు గిట్టుబాటు ధర ఇచ్చేవరకు, అధిక ధరలు తగ్గించే వరకు పోరాడుతూనే ఉంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతుసంఘం అంగన్‌వాడీ వర్కర్ యూనియన్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ బడ్జెట్ రూ.574 కోట్లు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ అంచనా ప్రతిపాదనను రూపొందించినట్టు మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.167.43 కోట్ల ప్రారంభ నిల్వ, జమలు రూ.407.18 కోట్లు వెరసి రూ.574.61 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించినట్టు చెప్పారు. గతేడాది 2022-23కు సంబంధించి రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలను రూ.560.95 కోట్ల నుంచి సవరించిన బడ్జెట్ ప్రతిపాదనలు రూ.485.16 కోట్లను అంశాల వారీగా వివరించారు. ఈ నేపథ్యంలో గతేడాదికి సంబంధించి ముగింపు నిల్వ రూ.160.88 కోట్ల నుంచి రూ.167.43 కోట్లు వచ్చాయన్నారు. ఈ ఏడాది నగరపాలక సంస్థ పరిధిలో పన్నులను చెల్లించడంలో ఇంటి యజమానులు ఖాళీ స్థలాల యజమానులు సకాలంలో చెల్లింపులు చేయడం పట్ల చెల్లింపుదారులకు కతజ్ఞతలు తెలిపారు. నగర పరిధిలో 32 కిలోమీటర్ల రహదారులను ఎండ్ టు ఎంట్ విధానంలో అభివద్ధి చేయడం వల్ల వాతావరణ కాల్యుష్యాన్ని నివారించ గలుగుతామన్నారు. నగరంలోని అన్ని సిసి కెమేరాలూ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తామన్నారు.

ఘనంగా అరసం జిల్లా మహాసభ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా ప్రథమ మహాసభ ఆదివారం ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అరసం జిల్లా కన్వీనర్ పడాల వీరభద్రరావు స్వాగతం పలుకగా, ప్రజానాట్యమండలి బందం అద్భుత గానాలాపనలతో కార్యక్రమం మొదలైంది. అరసం రాష్ట్ర కార్యదర్శి బొల్లినేని నాగార్జున సాగర్ సభకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ తొలుత కందుకూరి వీరేశలింగం దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936లో లక్నోలో అరసం మొదలైందని, 1943లో తెనాలిలో రాష్ట్ర అరసం ప్రథమ మహాసభ జరిగిందని తెలిపారు. కవులు తమ కవితలతో అమూల్యమైన జీవితాలలో మార్పులు తెచ్చి, చైతన్య స్రవంతి మార్గంలో అభ్యుదయంపై పయనింపజేస్తారని తెలిపారు. అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఓబులేసు, ఎస్.ఆర్.పథ్వి, చెరుకుమల్లి సింగారావు, ఆదిత్య డైరెక్టర్ ఎస్‌పి.గంగిరెడ్డి మాట్లాడారు. అనంతరం జిల్లా శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా డాక్టర్ కర్రి రామారెడ్డి, అధ్యక్షునిగా పడాల వీరభద్రరావు, ఉపాధ్యక్షునిగా డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, డాక్టర్ జనపాల కాళేశ్వరరావు, పధాన కార్యదర్శిగా ఎస్ఆర్.పృథ్వి, కార్యదర్శులుగా బిహెచ్.వి.రమాదేవి, పెనుమాకుల భాస్కరరావు ఎన్నికయ్యారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అరసం ప్రతినిధులు



ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

దాడిపై న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

న్యాయవాది దుంగిరాల సుభాష్‌పై పోలీసులు చేసిన దాడి అమానుషమని, తక్షణమే కారకులైన ఎస్ఐ నారాయణ స్వామి, ఇతర సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఎపి బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ళ సుబ్బారావు డిమాండ్ చేశారు. సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు పెద్దఎత్తున నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ధర్నా చేశారు.

పాడైన పంటల పరిశీలన

ప్రజాశక్తి-గోపాలపురం

ఆదివారం కురిసిన అకాల వర్షానికి ఈదురు గాలులకు మండలంలో సుమారుగా 200 ఎకరాల్లో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్టు వ్యవసాయ అధికారి బి.రాజారావు తెలిపారు. సోమవారం అధికారులు పంటనష్టాలను పరిశీలించారు. రబీ సీజన్‌లో మండలంలో 4,438 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారన్నారు. భీమోలు, గుడ్డిగూడెం, కొవ్వూరుపాడు, సగ్గొండ, వెంకటాయపాలెం, జగన్నాథపురం, గంగవరం గ్రామాల్లో ఈదురు గాలుల వల్ల పాలు పోసుకునే దశలో ఉన్న మొక్కజొన్న పైరు పడిపోయిందన్నారు. దీనివల్ల పంట దిగుబడిలో 40 నుంచి 80 శాతం నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఈ దశలో పడిపోవడం వల్ల గింజలు తయారవ్వడానికి అవసరమైన ఆహార పదార్థాలు సరఫరా ఆగిపోవడం వల్ల గింజలు పూర్తిస్థాయిలో అభివద్ధి చెందవన్నారు. ఉన్నతాధికారుల నుంచి అనుమతి వచ్చిన వెంటనే ఈ పంట నమోదు చేయించుకని నష్టపోయిన రైతుల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామనాన్రు. తుది జాబితాను రెవెన్యూ, వ్యవసాయ శాఖ గ్రామ స్థాయి కమిటీ ఆధ్వర్యంలో తయారు చేస్తామన్నారు.



పంటనష్టాలను పరిశీలిస్తున్న అధికారులు



నివాళి అర్పిస్తున్న విద్యార్థులు, హెచ్‌ఎం

శివాజీకి ఘన నివాళి

ప్రజాశక్తి-తాళ్లపూడి

మొగల్ సామ్రాజ్యవాదులను ఎదిరించి మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి విస్తరించిన ఛత్రపతి జీవితాన్ని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని రాగోలపల్లి ఎంపిపి పాఠశాల హెచ్‌ఎం దున్నా దుర్గారావు అన్నారు. శివాజీ వర్ధంతి సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ శివాజీ తన తండ్రి ఎదుర్కొన్న పరాజయాలను క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేసుకుని యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడై ప్రజలకు సురక్షిత పాలన అందించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితో పాటు ఆయా కుమారి మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు వరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సర్పంచుల సంబరాలు

ప్రజాశక్తి-గోపాలపురం

గ్రామ పంచాయతీ సర్పంచులు పదవి చేపట్టి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో సోమవారం సచివాలయాల్లో కేకు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డు మెంబర్లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ తమ విజయానికి కషి చేసిన ప్రజలకు గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామాలభివద్ధికి అంకితభావంతో పని చేస్తామని తెలిపారు. వాదాలకుంట సర్పంచ్ జొన్నకూటి మణెమ్మ ఎన్నికై మూడో ఏట ప్రవేశించిన సందర్భంగా ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు అంగన్వాడి ఆశ వర్కర్లు అభినందనలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు.

కూలీలకు తగ్గిన ఉపాధి పనులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జగన్ సర్కార్ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో కూలీలకు ఉపాధి హామీ పనులు తగ్గాయని మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూలీలకు పనులు కల్పిస్తే.. అందుకు అనుగుణంగా కేంద్రం మెటీరియల్ నిధులు కేటాయిస్తుందన్నారు. ఆ నిధులతో గ్రామాల్లో నిర్మాణ పనులు చేపట్టవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులను ఏ సంవత్సరానికి ఆ సంవత్సరమే ఖర్చు చేయాలని, తర్వాత ఏడాది వాడుకునేందుకు వీలుండదన్నారు. అయితే జగన్ సర్కార్ కూలీలకు ఉపాధి కల్పించడంతో నిర్లక్ష్యం వహించడం వల్ల కేంద్రం మంజూరు చేసే నిధులు వృథా అయిన పరిస్థితులు దాపురించాయని విమర్శించారు.

అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

అర్జీదారులకు సంతృప్తికరమైన విధానంలో తిరిగి రాకుండా పరిష్కారం చూపాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీలను జెసి ఎన్.తేజ్ భరత్‌తో కలిసి వినతి ప్రతాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగు పరుచుకుని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరస్కరించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు. ఎపి సేవ పోర్టల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్థులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. 221 మంది అర్జీదారులు తమ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ జి.నరసింహులు, డిసిహెచ్‌ఒ డాక్టర్ ఎం.సనత్ కుమారి పాల్గొన్నారు.

పోలీసు స్పందనలో 17 ఫిర్యాదులు

జిల్లా పరిధిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 17 మంది ఫిర్యాదుదారుల అర్జీలను ఎఎస్‌పి ఎం.రజనీ సోమవారం స్వీకరించారు. ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను జాప్యం లేకుండా తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆమె ఆదేశించారు.



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మాధవీలత

జీతాల కోసం కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి- గోకవరం

విద్యా శాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు వెంటనే విడుదల చేయాలని సోమవారం విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్ఎస్ఎ జెఎసి పిలుపు మేరకు నిరసన చేపట్టామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఫిబ్రవరి, మార్చి నెల జీతాలు వెంటనే విడుదల చేయాలని, మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నిబాబు, శ్రీనివాస్, మిరప రాజు, గీతా వరలక్ష్మి, లక్ష్మీకాంతం, శివ తులసి పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు కార్మికులు

కార్టూ'నిజం'



మన అసలు స్థానం ఇది కూడా కాదేమో సార్..!!



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ట్యాంకుల నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా కోసం ఏర్పాటైన జల జీవన్ మిషన్ ద్వారా ట్యాంకుల ఏర్పాటుకు మండలంలోని చివటం, ఉండ్రాజవరం, తాడిపర్రు, దమ్మెన్ను, సూర్యారావుపాలెం, కాల్దారి గ్రామాలు ఎంపికైనట్టు ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ టి.శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణానికి స్థల పరిశీలన చేయాల్సి ఉందని, సోమవారం చివటం, సూర్యారావుపాలెం, కాల్దారి గ్రామాల్లో డిఒతో స్థల పరిశీలన చేసినట్లు ఎఇ ఆర్.దుర్గాభవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ఈడుపుగంటి సత్యనారాయణ, కార్యదర్శి కె.కృష్ణవేణి, చివటం ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిహెచ్.పథ్వి, పాలంగి ఇంజనీరింగ్ అసిస్టెంట్ జి.రామకష్ణ, కాంట్రాక్టర్ ఎం.దుర్గాప్రసాద్, వాలంటీర్ జి.క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

జైలులో ఆర్ఒ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరంలో ఖైదీల తాగునీటికోసం ఒఎన్‌జిసి ఆర్ఒ వాటర్ ప్లాంట్‌ను కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అందించడం పట్ల కలెక్టర్ డాక్టర్ మాధవీలత అభినందించారు. సోమవారం ఆర్ఒ ప్లాంట్‌ను సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ ఎస్.రాజారావుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాధవీలత మాట్లాడుతూ ప్రతి కార్పొరేట్ సంస్థ సమాజానికి తోచిన రీతిలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ దిశలో ఒఎన్‌జిసి అధికారుల చొరవను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ ద్వారా రూ.2,83,200 విలువైన ఆర్ఒ ప్లాంట్‌ను సెంట్రల్ జైల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఎంఆర్.రవి కిరణ్, ఒఎన్‌జిసి ఎడి అమిత్ నారాయణ్, సిజిఎం నవేద్‌రావు, జిఎం ఎన్‌పి.జగన్నాథరావు, డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఎం.రాజ్‌కుమార్, ఎస్.కమలాకర్, జైలర్స్ కెవి.రామారావు, జి.వెంకటరమణ, కె.దుర్గా రమేష్, కె.సురేష్ కుమార్, సిహెచ్.రమేష్, వైద్యులు డాక్టర్ పి.కోమల, డాక్టర్ హారిక, డాక్టర్ రవి కుమార్ పాల్గొన్నారు.

జాలర్లు గుర్తింపు కార్డు కలిగి ఉండాలి

ప్రజాశక్తి-గోపాలపురం

చేపల వేటలో నైపుణ్యం కలిగిన జాలర్లకు మత్స్య శాఖ నుంచి గుర్తింపు కార్డు పొందాలని మత్స్య శాఖ ఎడి బి.సైదానాయక్, సర్పంచ్ అన్నెపు వెంకటలక్ష్మి తెలిపారు. సోమవారం భీమోలు గ్రామంలో నైపుణ్యం కలిగిన గిరిజన యానాదులకు సర్పంచ్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మత్స్య శాఖ ఎడి సైదా నాయక్ జాలర్లకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులు, కాలువలోకి వెళ్లి చేపలు పట్టుకుని జీవనోపాధి పొందే వారు ఏ సామాజిక వర్గమైనప్పటికీ చేపల వేటలో నైపుణ్యం కలిగి దానిమీద జీవనోపాధి పొందుతున్న జాలర్లకు గుర్తింపు కార్డు ఉండటంవల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే స్కీములకు ఈ గుర్తింపు కార్డు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 50 ఏళ్లు దాటిన మత్స్యకారులకు పెన్షన్ పొందేందుకు ఈ కార్డు ఉపయోగపడుతుందన్నారు. 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు వారు ఈ కార్డులు పొందవచ్చున్నారు. గ్రామ సచివాలయాల్లో ఉండే మత్స్యశాఖ సిబ్బంది వద్ద దరఖాస్తు చేసుకుని పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దుంపల రాంపండు, బండారు దొరబాబు పాల్గొన్నారు.



గుర్తింపు కార్డులు అందజేస్తున్న మత్స్యశాఖ అధికారులు

సౌండ్ సిస్టమ్ అందజేత

ప్రజాశక్తి-కడియం

మాధవరాయుడుపాలెంలో అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర ఆలయానికి డిజిటల్ సౌండ్ సెట్‌ను ఉండమట్ల సూరిబాబు సోమవారం అందజేశారు. గ్రామ సర్పంచ్ అన్నందేవుల చంటి ద్వారా రూ.లక్ష విలువైన మైక్ సెట్ , సౌండ్ బాక్స్‌లు ఆలయానికి అందించారు. ఈ సందర్భంగా దాత సూరిబాబును చంటి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాలయం స్థలదాత పుల్లా రామారావు, అడపా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - సీతానగరం

చినకొండేపూడిలోని పాతపేటలో సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్దె నాగరాజు, నందమూరి చిట్టి స్వామి, చిడిపి బుజ్జియా, బోజుల శీను, చిడిపి శీను, కొల్లి ఏసు, చిడిపి మణి, చిడిపి తాతారావు, చిడిపి వెంకట్రావు, గెద్దం పోసియ్య, కోడి సూరిబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కడియం

ఒంటిపూట బడులు ప్రారంభమైన తొలిరోజు సోమవారం మధ్యాహ్నం విద్యార్థులందరకు చల్లని మజ్జిగను కడియం మండల విద్యాశాఖాధికారి వి.లజపతిరాయ్ పంపిణీ చేశారు. మండుతున్న ఎండలు - ఒంటిపూట బడులు పిల్లలు ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం దాతల సహకారంతో మజ్జిగను అందించమని ఒంటిపూట బడుల ఉత్తర్వులలో పేర్కొంది. దీనికోసం ఎంపిపిఎం.1 పాఠశాల వేమగిరి హెచ్‌ఎం జయరాజు సమకూర్చిన మజ్జిగను పంపిణీ చేసి హెచ్‌ఎంను అభినందించారు. ఎంఇఒ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ముగిసే వరకు మజ్జిగ పంపిణీ చేస్తామని తెలిపారు.

నేరాలు ఘోరాలు

యానాంలో యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి - యానాం

యానాం పట్టణపరిధిలో యువతి సోమవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు యానాం పోలీసులు తెలిపారు. మెట్టకూరు గ్రామపరిధిలో వంశీకృష్ణ కాలనీకి చెందిన సూరిశెట్టి వెన్నెల (18) తన స్వగృహంలోనే ఫ్యాన్ చున్నీని బిగించి ఆత్మహత్య పాల్పడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కుటుంబం సభ్యులు గమనించి ఆమెను యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చిన ప్పటికి అప్పటికే ఆమె మతిచెందిందని వైద్యులు ధ్రువీకరించారు. వెన్నెల యానాం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కంప్యూటర్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతుందన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు గుర్తించి విచారణ చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని జిజిహెచ్ మార్చురీలో భద్రపరిచినట్లు చెప్పారు.ఎస్సై శేరు నూకరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


సూరిశెట్టి వెన్నెల

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. ఆంధ్రలో రూ.90లే విలువ గల ఇంపీరియల్‌బ్లూ 180 ఎంఎల్ 18 బాటిల్స్, మెన్స్ ఛాయిస్ 180ఎంఎల్, 96 బాటిల్స్ ఉన్నాయన్నారు.

బైకు నుంచి జారి పడి మహిళ మృతి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని వల్లూరు, వెదురుమూడి ఆర్ అండ్ బి రహదారిలో బైకు నుంచి జారిపడి వివాహిత మరణించింది. అంగర ఎస్ఐ బి.చంటి తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రపురం నుంచి చింతలూరు వెళ్లేందుకు వెలుగుబంటి శిరీష (23) భర్త శ్రీనివాస్ వారి ఇద్దరు చిన్నారులతో బైకుపై బయలుదేరారు. చింతలూరు వెళ్లాల్సిన వారు వల్లూరు వైపు వెళ్లిపోయారు. విషయం తెలుసుకుని వెనక్కి వస్తుండగా వల్లూరు, వెదురుమూడి మధ్యలో బైకు గోతిలో పడింది. దీంతో శిరీష రోడ్డుపై జారి పడి తలకు తీవ్ర గాయమయ్యింది. ఆమెను మండపేట ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంటి తెలిపారు.

లారీ ఆటో ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చాగల్లు

బ్రాహ్మణగూడెం ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం ఆటోను క్వారీ లారీ ఢీకొని ఆటోలో ఉన్న జక్కుల జార్జి (65) మతి చెందినట్లు ఎస్ఐ సిహెచ్ వి.రమేష్ తెలిపారు. మార్కొండపాడు గ్రామ శివారు కుంకుడుమిల్లి చెందిన ఆటోలో జార్జి నిడదవోలు బ్యాంకుకి వెళ్లి తిరిగి వస్తుండగా పంగిడి నుంచి నిడదవోలు వైపు వస్తున్న క్వారీ లారీ ఆటోను బలంగా ఢీకొనడంతో జార్జి మరణించారు. ఆటో డ్రైవర్కు గాయాలైనట్లు ఎస్ఐ తెలిపారు.


నిందితునితో పోలీసులు

దమ్ము చక్రాల దొంగ అరెస్ట్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని ఉండ్రాజవరం, పాలంగి, తాడిపర్రు గ్రామాల పరిధిలో ట్రాక్టర్ దమ్ము చక్రాల చోరీ కేసులో నిందితుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కె.రామారావు తెలిపారు. సోమవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా కె.సావరం గ్రామానికి చెందిన కొండేటి ఆదినారాయణను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 10 దమ్ము చక్రాలు, ఒక వ్యాన్ను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

250 మందికి నేత్ర వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక కస్తూర్బా ఆశ్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ సత్యం రమేష్ బాబు, డాక్టర్ రాయుడు శ్రీనివాస్ పాల్గొని సుమారు 250 మంది రోగులకు వైద్యం అందించారు. అవసరమైన మందులను అందించారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి వేమగిరి కంటి ఆసుపత్రికి పంపించారు. ఈ వైద్య శిబిరంలో సుందరపల్లి సుధాకర్, కె.శ్రీనివాస్, వై.వెంకటనారాయణ, చంటిబాబు పాల్గొన్నారు.

రామాలయాల వద్ద అన్నదానం

ప్రజాశక్తి-దేవరపల్లి

మండలంలో దేవరపల్లి, యర్నగూడెంలో సోమవారం శ్రీరామనవమి పండుగ ముగింపులో భాగంగా స్థానిక గ్రామాల్లో ఉన్న రామాలయాల వద్ద భారీ అన్నదానం నిర్వహించారు ఈ అన్నదానంలో గ్రామస్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


కాకినాడలో ది కార్తికేయ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ కార్యాలయం


తమ సొమ్ములు ఇప్పించాలంటూ బ్యాంకు వద్ద కూర్చున్న డిపాజిటర్లు


బ్యాంకులో రికార్డులు తనిఖీ చేస్తున్న విచారణాధికారులు

అధిక వడ్డీ ఆశ చూపి.. డిపాజిటర్లకు కుచ్చుటోపీ

- ది కార్తికేయ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ నిర్వాకం
- 150 మంది లబ్ధిదారుల గుర్తింపు
- రూ.6 కోట్లకు పైగా బకాయిలు గుర్తించిన అధికారులు
- సుమారు రూ.10 కోట్లకు పైనే డిపాజిట్లు ఉంటాయని అధికారుల అంచనా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కుటుంబంపై ఆధారపడకుండా వచ్చిన వడ్డీతో తను బతకాలని కాకినాడ చీడిక గ్రామానికి చెందిన లక్ష్మీ దుర్గ తన దగ్గర ఉన్నరెండు లక్షలను డిపాజిట్ చేసివచ్చిన పింఛన్‌తో బతుకుతెరువు సాగిస్తోంది. సమయం పూర్తయినతమ డబ్బులు కోసం మూడు నెలలుగా బ్యాంకు చుట్టూ తిరిగినా డబ్బులు ఇవ్వడం లేదు. అసలు సంగతి తెలుసుకుని ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేస్తోంది.

- పిల్లల చదువుతోపాటుగా, కుమార్తె పెళ్లి చెయ్యాలని తన దగ్గర ఉన్న ఆరు లక్షల పైగా సొమ్మును డిపాజిట్ చేసి మోస పోయిన కాకినాడకు చెందిన నాగేశ్వరరావు మరో కథ ఇది.

అధిక వడ్డీ ఆశ చూపి ప్రైయివేటు బ్యాంకులో డిపాజిట్లు చేసిన సుమారు 300 మందికి పైగాలబ్ధిదారుకు కుచుచ టోపీ పెట్టేందుకు సిద్ధమైన ది కార్తికేయ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వ్యవహారంపై సహకారశాఖ విచారణ చేపట్టింది. విచారణ అధికారిగా జిల్లా సహకార సొసైటీ అధికారి దుర్గాప్రసాద్ తమ సిబ్బందితో బ్యాంకుకు చేరుకుని బ్యాంకులో ఉన్న పలు పత్రాలను తనిఖీ చేశారు. దీంతోపాటుగా లబ్ధిదారులను ఎంతెంత డిపాజిట్లు చేశారో అనే దానిపై రాతపూర్వకంగా వివరాలు సేకరిస్తున్నారు. కాకినాడలో 20 సంవత్సరాల క్రితం కోది వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్తికేయ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ రిజిస్ట్రేషన్ జరిగింది. గతంలో కార్యకలాపాలు సజావుగానే జరిగేవి. కరోనా సమయంలో జయలక్ష్మి సొసైటీ బాగోతం బయటపడటంతో డిపాజిట్ దారులు తమ సొమ్ములు చెల్లించాలంటూ ఒత్తిడి తెచ్చారు. అయితే గత మూడు నెలల నుంచి లబ్ధిదారులకు బ్యాంకు నుంచి ఎటువంటి సమాధానం లేకపోవడంతో పాటుగా బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిలో భాగంగా విచారణ చేపట్టిన పోలీస్, సహకార శాఖ అధికారులు సోమవారం బ్యాంకుకు చేరుకుని పలు పత్రాలను తనిఖీ చేశారు.

249 సెల్‌ఫోన్ల రికవరీ

- మొబి ట్రాక్ తప్పకుండా వినియోగించుకోవాలి
- ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు వెల్లడి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

దొంగలించబడ్డ ఫోన్లను మొబి ట్రాక్ కాకినాడ పోలీస్‌లు రికవరీ చేసి పోగొటుటకున్న బాధితులకు జిల్లా ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు అందజేశారు. సోమవారం కాకినాడ జిల్లా ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను మొబి ట్రాక్ ద్వారా కనిపెట్టి 249 మంది బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ కాకినాడలో ఏర్పాటు చేసిన మొబి ట్రాక్ కాకినాడ పోలీస్ సేవలను కాకినాడ ప్రజలు ఎంతో సమర్ధవంతంగా వినియోగించుకుంటున్నారన్నారు. ఐటీ కోర్ టీం, సిసిఎస్ బృందాలను సమన్వయం చేసుకుంటూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిబ్బంది సంయుక్త కృషితో సమర్ధవంతంగా ఈ సేవలను అందిస్తు న్నామన్నారు. బాధితులు పోగొట్టుకున్న ఫోనులను రూ.37,35,000 ఉంటాయన్నారు. జనవరి నుంచి ఇప్పటివరకు 339 సెల్ ఫోన్ బాధితులకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి శ్రీనివాస్ డిఎస్‌పిలు అంబికా ప్రసాద్, పి.మురళీకష్ణ రెడ్డి, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


రికవరీ చేసిన ఫోన్‌ను అందజేస్తున్న ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు

ధవళేశ్వరం నుంచి పైపులైన్ నిర్మించాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

రిలయన్స్, ఒఎన్‌జిసి సాగునీటి కోసం ధవళేశ్వరం నుంచి నేరుగా పైపులైను నిర్మించుకోవాలని దరియాల తిప్ప రైతు సంఘం మాజీ అధ్యక్షులు మల్లాడి సత్తిబాబు డిమాండ్ చేశారు. తాళ్లరేవు నీటిపారుదల శాఖ కార్యాలయం వద్ద రిలయన్స్ పంపింగ్ స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో సత్తిబాబు మాట్లాడారు. చమురు సంస్థలైన రిలయన్స్, ఒఎన్‌జిసి సంస్థల వల్ల తాళ్లరేవు మండలానికి, అటు పుదిచ్చేరి యానాంకు సాగునీటి ఎద్దడి తలెత్తుతోందని, ఈ చమురు సంస్థలు ధవళేశ్వరం నుంచి నేరుగా పైపులైన్ నిర్మించి తమ కోటాలో వచ్చిన సాగునీరు 50శాతం రైతాంగానికి ఇచ్చి, మిగిలిన సాగునీరు వాటి అవసరాలకు వినియోగించు కోవాలన్నారు. అలా కాకుండా, తాళ్లరేవు మండలం మల్లం కోట లాకుల వద్ద ఒఎన్‌జిసి సాగునీరును అన్యాయంగా తరలించక పోతుందని, సైఫాన్ తూము దాటి అతి కష్టంగా వచ్చిన మిగిలిన సాగునీరును రిలయన్స్ సంస్థ రైతుల నడ్డి విరిచి సాగునీటిని తరలించకపోతోందని అన్నారు. ఈ రెండు సంస్థల వల్లే మండలంలోని వేలాది ఎకరాలకు, సాగునీరు అందక పంటలు బీటలు వారు తున్నాయన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి సాగునీటి ఎద్దడిని అరికట్టాలని డిమాండ్ చేశారు.

న్యాయవాదులపై దాడులకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో న్యాయవాది హత్య, రాజమండ్రి న్యాయవాదిపై పోలీసులు దాడులకు వ్యతిరేకంగా ప్రతిపాడులో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. అనంతరం న్యాయమూర్తి కాటం భానుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బుగత శివ మాట్లాడుతు పోలీసులు న్యాయవాదిపై దాడి చేసి గాయపరచడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ సంఘటనకు కారుకులను కఠినంగా శిక్షించడంతో పాటు న్యాయవాది రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు ఆడారి సుగుణ, కోశాధికారి ఆర్ వెంకట్రావు, సహాయ కార్యదర్శి రాయి శ్రీనివాసరావు, కల్చరల్ కార్యదర్శి జి సుబ్రహ్మణ్యం, న్యాయవాదులు అవసరాల దేవి, చిట్టంశెట్టి పుల్లయ్య, ఏ కుక్కుటేశ్వర రావు, జోగేష్, సజన, నాగేంద్ర, మల్లేశ్వం రావు, లోవదుర్గ, కాపిశెట్టి శ్రీనివాస్ ఆకుల హరిబాబు ఉన్నారు.


న్యాయమూర్తి భానుకు వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

దస్తావేజులు పోయినవి

శ్రీమతి పెదపాటి నాగమణి, భర్త : బాబూరావు, వయస్సు : 51 సం॥రాలు, తిమ్మరాజుపాలెంగ్రామం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ అను నేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నాకు చెందిన **ఒరిజినల్ దస్తావేజు(నెం.1883/2015), దానికి సంబంధించిన లింకు డాక్యుమెంట్లు (1) దస్తావేజు నెం.1608/2013, (2) దస్తావేజు నెం.2124/2012, (3) దస్తావేజు నెం. 281/1984** గా ఉండి ఉన్నవి. జిరాక్స్ నిమిత్తం మా ఇంటి వద్ద నుండి నిడదవోలు పట్టణంకి మోటారు సైకిల్‌పై వస్తుండగా పడిపోయినవి. ఎంతవెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో పైన తెలిపి చిరునామాకు అందచేయగలరు.

టిడిపితోనే సంక్షేమ పాలన సాధ్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రజా సంక్షేమ పాలన కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ ఎంఎల్ఎ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వనమాడి కొండబాబు తెలిపారు. వైసిపి పాలనలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ - మన కాకినాడకు కార్యక్రమంలో సోమవారం 27 వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, సాయిబాబా, కోడూరు కుమారస్వామి (పెద్ద), బుంగా నూకాలమ్మ, అందనాపల్లి శ్రీనివాస్, సూరాడ అప్పారావు, నామాల మల్లి, నాగమణి, కోడూరు ప్రసాద్, దేవి తదితరులు పాల్గొన్నారు.

ద్వారంపూడి హయాంలో నగరాభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గడిచిన నాలుగేళ్ల కాలంలో నగరంలో చేసిన అభివృద్ధి శూన్యమని టిడిపి కాకినాడ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుంకర పావని విమర్శించారు. కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరులతో సమావేశంలో ఆమె మాట్లాడారు. స్థానిక జగన్నాధపురం లోని ఎన్‌టిఆర్ వారధి కుంగిపోతే ఆ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకు రాకుండా కార్పొరేషన్ ఖజానా నిధులను వినియోగించడం వల్ల కార్పొరేషన్ దివాలా తీసిందని దీనికి ఎంఎల్ఎ ద్వారంపూడి వైఖరియే కారణమని పావని చెప్పారు. టిడిపి ప్రభుత్వ హయాంలో టిడ్కో గృహ సముదాయాన్ని నిర్మిస్తే అది నేటికీ కూడా 1200 మంది లబ్ధిదారులకు అందించడంలో ఎంఎల్ఎ ద్వారంపూడి విఫలం చెందారన్నారు. నగరంలో పేద ప్రజలకు ఇల్లు ఇచ్చానని చెబుతున్న వైసిపి నేతలు అది ఎక్కడ ఇచ్చారో ఆ ఇళ్లపై సంతప్తి చెందామంటూ లబ్ధిదారులతో చెప్పించగలరా అని పావని ప్రశ్నించారు. కాకినాడ నగరంలోని జయలక్ష్మి కోఆపరేటివ్ సొసైటీ చెందిన ఖాతాదారుల భవిష్యత్‌ను అతను పట్టించుకోకపోవడంతో మరో ఇదే తరహా కార్తికేయ బిల్డింగ్ సొసైటీ కూడా దివాలా తీసే దశలో ఉందని ఆమె చెప్పారు. సమావేశంలో చాపల లీలా ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

పది, ఇంటర్ సర్టిఫికెట్లు పడిపోయినది

సుంకర శ్రీవెంకటలక్ష్మి విజయ కుమార్, తండ్రి: శ్రీనివాస్, డోర్ నెంబర్: 2-54, మెరక వీధి, కేశవరం, మండపేట మండలం, డా.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్. నా యొక్క పదవ తరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లను జిరాక్స్ నిమిత్తం కేశవరం నుండి మండపేట మోటార్ సైకిల్ వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
10th Mark List Bearing No. 1809117616, Intermediate Mark List Registered No. 2003254435.

సుంకర శ్రీవెంకటలక్ష్మి విజయ కుమార్
తండ్రి: శ్రీనివాస్, డోర్ నెంబర్: 2-54,
మేరక వీధి, కేశవరం, మండపేట మండలం,
డా.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
సెల్: 81859 32767


విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న అపోలో వైద్యులు

ఆదిత్య ఫార్మసీలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య కాలేజ్ అఫ్ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.కె.రవిశంకర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో అపోలో హాస్పటల్ వైద్యులు ఎం.ప్రవీణ్ కుమార్, ఇ.సుభాష్, శ్రీధర్‌లు మాట్లాడుతూ వేసవి కాలంలో వడదెబ్బ, జ్వరాలు వంటి సంబంధించిన ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురించి వివరించారు బలహీనంగా ఉన్న విద్యార్థులకు ఐరెన్ టాబ్లెట్లు, సిరప్ లను అందించారు. ఎన్. ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు లు పాల్గొన్నారు.

ఎట్టకేలకు భీమోలు రోడ్డుకు మోక్షం

ప్రజాశక్తిగోపాలపురం

భీమోలు నుంచి గోపాలపురం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడంతో ప్రయాణులకు ఇబ్బందులకు తెరపడిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. భీమోలు గ్రామం నుండి ప్రజలు గోపాలపురంలోని ప్రభుత్వ కార్యాలయాలకు, నిత్యం పలు అవసరాల నిమిత్తం రావాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా భీమోలు గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధితులు అత్యవసర సమయాలలో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లేవారు, పలు కార్యక్రమాల నిమిత్తం ప్రజలు ఆ గ్రామం నుండి రావడానికి, తిరిగి ఆ గ్రామం వెళ్లడానికి నరకయాతన పడ్డారని తెలిపారు. ఎట్టకేలకు జిల్లా పరిషత్తు నిధులు రూ.80 లక్షల మంజూరు చేయడంతో 5 కిలోమీటర్లు బీటీ రోడ్డుకు నిర్మాణం పనులు శరవేగంగా జరగడంతో ప్రజలు ఆనందం చేశారు.


వేగంగా సాగుతున్న భీమోలు రోడ్డు నిర్మాణ పనులు

కల్తీ మాంసం విక్రయాలపై చర్యలు

ప్రజాశక్తి- గోకవరం

గోకవరంలో నిల్వ మాంసాలు విక్రయంపై సొసైటీ అధ్యక్షుడు గాజింగం సత్తిబాబు ఆధ్వర్యంలో నిరసన చేపట్టిన నేపథ్యంలో అధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం రాజమహేంద్రవరం పశుసంవర్ధక శాఖ డిడి కె.సత్యనారాయణ ఎంపిపి కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. డిడి సత్యనారాయణ మాట్లాడుతూ మాంసం విక్రయిస్తున్న దుకాణదారులకు ప్రభుత్వం నుండి అనుమతులు పొందిన తర్వాతే మాంస విక్రయాలు జరపాలని తెలిపారు. అనుమతులు లేకుండా మాంసం విక్రయాలు జరిపితే మాంసం అమ్మకం దారులపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు మాంసం ఆరోగ్యకరంగా ఉందని సర్టిపై చేసిన తర్వాతనే మాంసం విక్రయాలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు సుంకర వీరబాబు, ఎంపిడిఒ కెవిఎస్ఎస్ఎస్.మూర్తి, పంచాయతీ కార్యదర్శులు, పశుసంవర్ధక శాఖ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిడి సత్యనారాయణ

గ్రామపంచాయతీ కార్యాలయం, మోదుకూరు

ఆలమూరు మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర కోనసీమ జిల్లా

నెం. 9/2023 **టెండరు నోటీసు** తేది.04-04-2023

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, మోదుకూరు గ్రామపంచాయతీకి 2023-24 సం॥మునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈక్రింది సంతకం చేసిన వారిచే ది. 13-04-2023వ తేదీ గురువారం మధ్యాహ్నం 2:00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు 3:00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరుకు డిపాజిట్ షెడ్యూల్‌లో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు ఒకొక్కరికి
1.	2023-2024 (డి.01-04-2023 నుండి డి.31-03-2024 వరకు) సం॥మునకు ముగ్గురు స్వీపర్లు, ఒక డ్రైను క్లీనరు, పోస్టులు సరఫరా	100-00
2.	2023-2024 (డి.01-04-2023 నుండి డి.31-03-2024 వరకు) సం॥మునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిల్ మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా	100-00
3.	2023-2024 (డి.01-04-2023 నుండి డి.31-03-2024 వరకు) సం॥మునకు మంచినీటి పైపులైన్ విడిభాగములు, కుళాయి విడిభాగములు సరఫరా	100-00
4.	2023-2024 (డి.01-04-2023 నుండి డి.31-03-2024 వరకు) సం॥మునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడిభాగములు, ఒక ఎలక్ట్రీషియన్ సరఫరా	100-00
5.	2023-2024 (డి.01-04-2023 నుండి డి.31-03-2024 వరకు) సం॥మునకు ట్యాంకు వాచరు-1 పోస్టు, కంప్యూటర్ ఆపరేటర్-1 పోస్టు	100-00

నోట్: గ్రామపంచాయతి నిధుల లభ్యతను అనుసరించి చెల్లింపులు చేయబడును.

శ్రీమతి పెంటపాటి శ్యామల
సర్పంచ్, గ్రామపంచాయతి, మోదుకూరు

సం/- **డి.సుబ్బారావు**
కార్యదర్శి, గ్రామపంచాయతి, మోదుకూరు

యానాం వార్తలు


పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఆర్ఎఒ మునిస్వామి, ఇఒ లక్ష్మణ ప్రవీణ్

పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలో పదోవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమైన సందర్భంగా పరీక్ష కేంద్రాలను ఆర్ఎఒ మునిస్వామి విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ సందర్శించారు. మొత్తం మూడు కేంద్రాలలో 693 మంది హాజరవ్వాల్సి ఉండగా 686 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని,ఏడుగురు పరీక్షకు గైరాజరయ్యారని విద్యాశాఖాధికారి లక్ష్మణ ప్రవీణ్ తెలిపారు.



బాల్ బ్యాండ్‌మెంటన్ విజేతలు

బాల్ బ్యాడ్మింటన్‌లో తృతీయ స్థానం

-స్టార్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహీత చిన్ని కృష్ణ

మహారాష్ట్ర మూర్తి జాపూర్ లో సోమవారం జరిగిన 67వ జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలలో పుదుచ్చేరి బాలుర విభాగంలో యానాం బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ నుండి మహారాష్ట్ర జట్టుపై అత్యంత ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం సాధించినట్లు క్లబ్ సెక్రటరీ కాపగంటి ఆదర్శ శేష సుమన్ సోమవారం తెలిపారు. అదేవిధంగా డబుల్స్, మిక్స్ డబుల్స్ బాలుర విభాగంలో తృతీయ స్థానం కైవాసం చేసుకున్నట్లు తెలిపారు. పెసింగి చిన్నికృష్ణ అనే క్రీడాకారుడు స్టార్ ఆఫ్ ఇండియా అవార్డును గెలుచుకున్నాడని హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులకు సహకరించిన కోచ్ బట్ట శ్రీనివాస్, క్రీడాకారులు కర్రీ రమ్య తేజశ్రీ, కాపు అనూష, చింతా వాసు,కర్రీ రాఘవేంద్ర వర్మ, మహ్మద్ జాఫర్ అలీ, జగడం ప్రవీణ్ కుమార్‌లను ఆయన అభినందించారు.

In The Court Of The IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram East Godavari District
M.V.O.P.No. 09/2023

Between:
Akkisetti Kalyani and Others ...**Petitioner**
(2nd and 3rd Petitioners are being minors represented by their mother and natural guardian Akkisetti Kalyani P1)
AND
Rekhadi Durga Prasad and Others ...**Respondents**

Notice to Respondent:
R-2: Reddy Durga Reddy, S/o. Arjuna Rao, Age Not Known, D.No. 47-7-54, Block No. 47, Mogapeta, Jagannaickpur, Kakinada, Pin: 534 001. (Owner of Tata Septic Tank bearing Regd. No. AP 02 TX 7756)
In the above M.V.O.P.No. 09/2023 the 2nd respondent hearing date stand posted to **17-05-2023 at 10:30 A.M.** before the 2nd additional district and sessions judge, amalapuram, E.G.Dist. Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.
Hearing Date: 17-05-2023

Amalapuram, 01-04-23.
N.RAJASEKHAR
Advocate, Amalapuram.
Cell: 98491 93665

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 646/2022

Between:
Tammisetti Janardhan ...**Plaintiff**
AND
Lolabattu Veeranjaneya Raju & Another
TO:
2) Grandhi Kamala, W/o. Grandhi S.P.V.N.Murthy, D.No. 78-16-8/4, Katari Nagar, Rajamehandravaram, E.G.Dist., RAJ JCJC ...**Defendant**

వాది తరుపు వేయించిన ప్రకటన

ఇందుమూలముగా రెండవ ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా., పై నెంబరు దావాలో మీకు సమన్లు కోర్టు ద్వారా పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున **ది.17-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలుపుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షములో దావా విచారణ చేసి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

Tanuku, 03-04-2023.
G.VEERREDDY
Advocate for Plaintiff
Tanuku. Cell: 94406 07793

In The Court Of The IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram East Godavari District
M.V.O.P.No. 46/2022

Between:
Sangadi Bhyrava Swamy ...**Petitioner**
AND
Malladi Narendra Varma and Others ...**Respondents**

Notice to Respondent:
R-2: Lanke Pusaraju, S/o. Suribabu, Hindu, Age Not Known, D.No. 1-83, Pusalamma Gudi Daggara, Guthenadeevi, I.Polavaram Mandal, Konaseema Pin: 533 464. (Owner of Bolero Van Bearing Regd. No. AP 35 TB 0119)
In the above M.V.O.P.No. 46/2022 the 2nd respondent hearing date stand posted to **12-04-2023 at 10:30 A.M.** before the 2nd additional district and sessions judge, amalapuram, E.G.Dist. Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.
Hearing Date: 12-04-2023

Amalapuram, 02-04-23.
N.RAJASEKHAR
Advocate, Amalapuram.
Cell: 98491 93665

In The Court Of The IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram East Godavari District
M.V.O.P.No. 170/2022

Between:
Guddati Venkataratnam ...**Petitioner**
AND
Bhupathi Naveen and Others ...**Respondents**

Notice to Respondent:
R-2: Nagabathula Ramesh Babu, S/o. Late Pallayya, Hindu, age 39 Years, D.No. 2-133A, Nandampudi Village, Ambajipeta Mandal, E.G.Dist. Pin: 533 214. (Driving Teacher of Anjali Driving School of Maruthi Swift Car bearing Regd. No. AP 39 TU 0358)
In the above M.V.O.P.No. 170/2022 the 2nd respondent hearing date stand posted to **17-05-2023 at 10:30 A.M.** before the 2nd additional district and sessions judge, amalapuram, E.G.Dist. Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.
Hearing Date: 17-05-2023

Amalapuram, 01-04-23.
N.RAJASEKHAR
Advocate, Amalapuram.
Cell: 98491 93665

మహారాజశ్రీ గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: ప్రత్తిపాడు
F.D.I.Petition No. 352/2022
O.S.No. 137/2018

బిట్వీన్:
మట్ల రమణ, తండ్రి: చంద్రరావు, వయస్సు 45 సం॥లు, డో.నెం. 3-20, ఎస్.అగ్రహారం గ్రామం, రౌతులపూడి మండలం.
...**వాది /పిటీషనరు**
మరియు
1) బండారు వీర్రాజు, తండ్రి: అప్పారావు, వయస్సు 40 సం॥లు, డో.నెం. 5-33, ఎస్.అగ్రహారం గ్రామం, రౌతులపూడి మండలం.
2) బండారు రాణి, భర్త: వీర్రాజు, వయస్సు 37 సం॥లు, డో.నెం. 5-33, ఎస్.అగ్రహారం గ్రామం, రౌతులపూడి మండలం.
...**ప్రతివాదులు /రెస్పాండెంట్లు**

ప్రకటన

పై గ్రంధములో పిటీషనరు, రెస్పాండెంట్లు పై శ్రీ కోర్టు వారు ఇచ్చిన ప్రిమిలినరీ డిక్రీ ది.25-09-2019 ప్రకారం ఫైనల్ డిక్రీ ఇప్పించమని కోర్టులో పిటీషను వేసుకున్నారు. శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం రెస్పాండెంట్లుకు నోటీసులు ఎన్నిసార్లు పంపించినా తీసుకొనడం లేదు. కావున ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 03-05-2023 వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు రెస్పాండెంట్లు పై కోర్టులో హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

చెలంకూరి రామకృష్ణ
పిటీషనరు తరుపు అడ్వకట్,
ప్రత్తిపాడు. సెల్: 98492 06179